

# సూర్య

సాటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,1 జనవరి 2026

8 పేజీలు


# జల కేళికి వేళాయె..

## కాకినాడ 'ఉప్పుటేరు'లో కేరళ తరహాలో...బోట్ రేసింగ్ హంగామా!





- కేరళను తలపించేలా జలక్రీడల సంబరం
- జగన్నాథపురం ఉప్పుటేరులో సరికొత్త చరిత్ర
- ముస్తాబవుతున్న రేసింగ్ ట్రాక్ : రంగంలోకి నగర పాలక సంస్థ
- స్మార్ట్ సిటీ పర్యాటకానికి 'బోట్ రేసింగ్' కిక్
- రెండు వంతెనల మధ్య ఉత్కంఠభరిత పోరు
- పర్యాటకుల కన్ను.. కాకినాడ వైపు!
- కాకినాడ ఖ్యాతిని రాష్ట్రస్థాయికి చేర్చేలా కమిషనర్ కృషి

"కేరళ బ్యాక్ వాటర్స్ రేసింగ్ మజా..ఇక కాకినాడ కయ్యలో! స్మార్ట్ సిటీ ఉప్పుటేరు జలాలపై జనవరి నెలాఖరున కేళీ విలాసం..నవ్యాంధ్ర పర్యాటకానికి కొత్త చిరునామాగా జగన్నాథపురం బోట్ రేసింగ్ ర్యాలీ!" వచ్చే నెలాఖరున రెండు రోజుల పాటు మెగా ఈవెంట్..నవ్యాంధ్ర పర్యాటక రంగంలో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుడుతున్న కాకినాడ కార్పొరేషన్ !

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** దక్షిణ భారత దేశపు వెనిస్ నగరంగా పేరొందిన కాకినాడ, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి పర్యాటక హబ్‌గా మారబోతోంది. కేరళలోని 'పున్నమడ' కాయల్‌ను తలపించేలా, కాకినాడ జగన్నాథపురం ఉప్పుటేరు జలాలపై జనవరి నెలాఖరున 'మెగా బోట్ రేసింగ్ ర్యాలీ' నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. సంక్రాంతి సంబరాల ముగింపు కానుకగా, నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ ప్రతిష్ఠాత్మక వేడుక జరగనుంది.నిక్షేత్రస్థాయిలో ఏర్పాట్ల పర్యవేక్షణనిబుధవారం ఉదయం కాకినాడ నగర పాలక సంస్థ ఇన్‌చార్జీ

- తరువాయి 2లో..

## కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్

# అభివృద్ధికి కొత్త ఊపు

- అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లతో ప్రజారంజక పాలన
- సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్
- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పాలనలో నూతన ఒరవడిసృష్టిస్తూ, 18 మాసాల్లో చారిత్రక విజయాలను సొంతం చేసుకుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టిసుభాష్‌పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై మంత్రి సుభాష్ బుధవారం ఒక ప్రకటన విడుదలచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం 'స్వర్ణాంధ్ర' దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సూపర్ హిట్‌గా అమలు చేసిందని మంత్రి వెల్లడించారు. 'తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు, 'దీపం-2' పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా 3.25 కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా కింద రికార్డు స్థాయిలో రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్లు అందజేశామని తెలిపారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధికి పెద్దపీట వేసామని మంత్రి సుభాష్ అన్నారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నామని, తద్వారా 16.13 లక్షల ఉద్యోగాలకు మార్గం సుగమమైందన్నారు.

- తరువాయి 2లో..

## ఏజెన్సీ ప్రజలకు సత్వరమే

# ప్రభుత్వ సేవలు

- ఘనంగా 'పోలవరం' నూతన జిల్లా ప్రారంభోత్సవం
- జిల్లా కలెక్టర్‌గా దినేష్ కుమార్, జేసీగా శ్రీపూజ బాధ్యతలు స్వీకారం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రజలకు ప్రభుత్వ సేవలు సత్వరమే అందించడంతో పాటు పరిపాలనా సౌలభ్యం దృశ్య పోలవరం నూతన జిల్లా రంపచోడవరం కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో పోలవరం జిల్లా కలెక్టర్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం నిర్వహించారు. రంపచోడవరం శాసనసభ్యులు, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి, రాష్ట్ర ఎస్టీ కమిషన్

- తరువాయి 2లో..

## ప్రజా సంక్షేమమే ఊపిరి.. నవోదయమే లక్ష్యం!

**- రాజ్యసభ సభ్యుడు సాన**



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** "2025లో ఉషోదయం చూశాం..2026లో నవోదయానికి శ్రీకారం చుట్టబోతున్నాం" అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే అద్భుతమైన మార్పులు వచ్చాయని, సంక్షేమ పథకాలతో ప్రతిపేదవాడి ఇంట్లో వెలుగులునిండాయని ఆయన పేర్కొన్నారు.

**ముఖ్య విశేషాలు :**

**హామీల అమలు:** ఎన్నికల్లో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను ప్రభుత్వంచిత్తశుద్ధితోఅమలు చేస్తోంది.

**- క్రమం తప్పని పింఛన్:** గత 18 నెలలుగా ఒక్క రోజు కూడా ఆలస్యం కాకుండా, అవసరమైతే ఒక రోజు ముందుగానే పింఛన్లను లబ్ధిదారుల చేతికి అందిస్తున్నాం.

**- సంక్షేమ విప్లవం:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,'దీపం 2.0'ద్వారా

- తరువాయి 2లో..




# ఏజెన్సీ ప్రజలకు సత్వరమే ప్రభుత్వ సేవలు





మొదటిపేజి తరువాయి

చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బి.శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ పోలవరం జిల్లా రంపచోడవరం నూతన ఇన్చార్జి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రిబ్బన్ కట్ చేసి పోలవరం నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. పోలవరం నూతన జిల్లా కలెక్టర్, నూతన జాయింట్ కలెక్టర్ యూత్ ట్రైనింగ్ సెంటర్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చాంబర్లలలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ను ఆహ్వానించి వారి చాంబర్లలో రిబ్బన్ కట్ చేసి కూర్చోబెట్టడం జరిగింది.ఈ సందర్భంగా పోలవరం నూతన ఇన్చార్జి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతముగా రంపచోడవరం నియోజకవర్గాన్ని గుర్తించి 12 మండలాలలో గిరిజన ప్రజలకు వివిధ రకాల సేవలు సకాలంలో అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లు పరిధిలోని ప్రజలు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు రావాలంటే సుమారు 250 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ప్రజలు రావాలంటే చాలా ఇబ్బందులు పడేవారిని, ఇకనుండి రంపచోడవరం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రభుత్వ సేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నూతన జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం వై టి సి, పీఎంఆర్సి నుండి సేవలందించే విధంగా ఈ రెండు భవనాలను ప్రస్తుతం ఉపయోగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాలు యధావిధిగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. మారుమూల గ్రామాల గిరిజనులకు వివిధ రకాల సేవలు అందించే విధంగా కొత్తగా గుర్తేడు మండలాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అడవి తల్లి బాట కార్యక్రమం కింద ఈ ప్రాంత గిరిజనులకు ఉపయోగపడే విధంగా రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పీఎం జన్మన్ పథకం ద్వారా పివిటిజి అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జి రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు లింక్ రోడ్లు, మారుమూల గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత 2024లో రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తెలపగా 2025 సంవత్సరంలోనే పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా ఏర్పాటు చేయడం ప్రపంచంలోనే ఇది గొప్ప చరిత్రని ఆమె అన్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు డివిజనులకు ఈ జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఆమె అన్నారు. ప్రస్తుతం ఏఎస్ఆర్ జిల్లాకు ఈ ప్రాంత ప్రజల సమస్యలు తెలిపేందుకు చాలా ప్రయాసలు పడి వస్తున్నారని, ఇకనుండి రంపచోడవరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ రకాల సమస్యలు తెలియపరుచుకునే విధంగా నూతన జిల్లా ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గిరిజనుల విన్నపాలను పూర్తిస్థాయిలో పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం పోలవరం జిల్లాగా రంపచోడవరం నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొద్దిపాటి సమయంలోనే ప్రభుత్వ ఉత్తర్వులను పాటించి నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏర్పాట్లను చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సుమారు రెండు నెలల్లో గెజిట్ పబ్లికేషన్ రావడం, మరికొన్ని కొద్ది రోజుల్లోనే నూతన కొత్త జిల్లా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, వంతల రాజేశ్వరి, గిరిజన సంఘ నాయకులు కంగల శ్రీనివాసరావు, వెదుళ్ళ లచ్చిరెడ్డి తదితరులు మాట్లాడారు.

ముందుగా ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేసారు. నూతన జిల్లా ఏర్పాటు అయిన సందర్భంగా ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి సన్మాన కార్యక్రమాన్ని వివిధ గిరిజన సంఘాలు ప్రతినిధులు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి సాయి ప్రశాంత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, మైనార్టీ బోర్డు డైరెక్టర్ సుభానీ, జడ్పిటిసి సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, బేబీ అచ్యుత, సర్పంచ్ మంగా బొజ్జయ్య, మండల ఉపాధ్యక్షులు కె బాలకృష్ణ, కూటమి నాయకులు పి శ్రీనివాసరావు, కె.లక్ష్మి, ఎంపీటీసీ వి.లక్ష్మి, సర్పంచ్ చెదల దేవి, ఐటీడీఏ ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ, ఏడిఎం అండ్ హెచ్ఓ పి.సరిత, ఈఈ ఐ.శ్రీనివాసరావు, తాసిల్దార్ పి.బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, ఏఓ కె.లక్ష్మణ్, పీహెచ్ఓ దేవదానం, డిప్యూటీ తాసిల్దారులు స్వామి, శివ, రవీంద్ర, గిరిజన సంఘం నాయకులు, టీడీపి నాయకులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై.నిరంజనీదేవి, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త ఊపు

మొదటిపేజి తరువాయి

మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టడం యువత పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి 'అన్నదాత సుఖీభవ' కింద రూ.6,310 కోట్లు జమ చేశామని, ధాన్యం సేకరణ డబ్బులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. పోలవరం పనుల్లో వేగం పెంచడంతో పాటు, 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టడానికి 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేశామని, తద్వారా క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందని మంత్రి తెలిపారు. రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు కేటాయించడమే కాకుండా, మరో 3 వేల కోట్లు రహదారుల నిర్మాణానికి కేటాయించామన్నారు. గ్రామాల్లో 'పల్లె పండుగ' ద్వారా 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఈ ఏడాది మైనారిటీల సంక్షేమానికి రూ. 3,670 కోట్లు ఖర్చు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని 11.28 శాతం డబుల్ డిజిట్ గ్రోత్‌కు చేర్చగలిగామని ఆయన హర్షం వ్యక్తం చేశారు.నిఅన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, 2025లో సాధించిన ఈ 60 విజయాలు కేవలం ఆరంభం మాత్రమేనని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా కృషి జరుగుతుందన్నారు. ప్రజల పక్షాన నిలిచి జనరంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సంక్షేమమే ఊపిరి.. నవోదయమే లక్ష్యం!

మొదటిపేజి తరువాయి

ఉచితగ్యాస్ సిలిండర్లు, విద్యార్థులకు 'తల్లికి వందనం', రైతులకు 'అన్నదాతా సుఖీభవ' ఆర్థిక చేయూత, నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు.కాకినాడ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ.. భవిష్యత్తులో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మరిన్ని అడుగులు వేస్తుందని సతీష్ బాబు స్పష్టం చేశారు.

# మండలంలో 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది

**- ఏవో చక్రధర్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలో 150 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి చక్రధర్ తెలిపారు. మండలంలో ఉన్న ప్రైవేట్ డీలర్, పిఎసిఎస్, జడ్డంగి రైతు సేవా కేంద్రాల్లోలో కలిపి 180 మెట్రిక్ టన్నుల యూరియా అంధుబాటులో ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాలను తనిఖీ చేసి ఎంఆర్‌పీ దరలకే ఎరువులు విక్రహించాలని ఏవో చక్రధర్ డీలర్లకు తెలిపారు.

# జల కేళికి వేళాయె..

మొదటిపేజి తరువాయి

కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, ఉన్నతాధికారుల బృందంతో కలిసి జగన్నాథపురం వంతెనల మధ్య ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. ఎన్టీఆర్ బ్రిడ్జి నుంచి చంద్రిక థియేటర్ వంతెన వరకు ఉన్న పరిసరాలను కాలినడకన పరిశీలిస్తూ, అభివృద్ధి పనులపై ఎస్.ఈ. పి. వెంకట్రావుకు దిశానిర్దేశం చేశారు.

**హైలైట్స్ : ఈవెంట్ స్పెషాలిటీస్ ఇవే..**

అద్భుత వేదిక : జగన్నాథపురం రెండు ప్రధాన వంతెనల మధ్య ఉన్న ఉప్పుటేరు సహజ సిద్ధమైన రేసింగ్ ట్రాక్‌గా మారనుంది.

పర్యాటక కళ : పర్యాటకులను ఆకర్షించేలా పార్కుల సుందరీకరణ, పారిశుద్ధ్య పనులకు యుద్ధప్రాతిపదికన ఆదేశాలు.

గ్యాలరీ ఏర్పాట్లు : వేల సంఖ్యలో వచ్చే వీక్షకుల కోసం వంతెనల పైన, ఒడ్డున ప్రత్యేక ఏర్పాట్లపై సమీక్ష.

"సంక్రాంతి పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ, రాష్ట్ర స్థాయిలో కాకినాడకు పేరు తెచ్చేలా ఈ బోట్ రేసింగ్‌ను నిర్వహిస్తున్నాం. జనవరి నెలాఖరున జరిగే ఈ జలక్రీడలు పర్యాటకులకు సరికొత్త అనుభూతిని ఇస్తాయి." – ఎన్.వి.వి. సత్యనారాయణ, ఇన్‌చార్జ్ కమిషనర్.

**ముస్తాబవుతున్న స్మార్ట్ సిటీ :**ఈ మెగా ర్యాలీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యంత్రాంగం, ఉప్పుటేరు పరిసరాలను కార్పొరేట్ లుక్‌లోకి మార్చేందుకు కసరత్తు చేస్తోంది. అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వీచరణ్ తదితర అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి, ర్యాలీ నిర్వహణకు తక్షణ కార్యాచరణ ప్రకటించారు.నిరాష్ట్ర పర్యాటక రంగంలోనే మైలురాయిగా నిలవనున్న ఈ ఈవెంట్‌తో కాకినాడ 'బ్లూ టూరిజం'కు కొత్త రెక్కలు రానున్నాయి. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని వీక్షించేందుకు ప్రజలు ఇప్పుడే ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఘనంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** పోలవరం జిల్లా ఎటపాక మండలం చెన్నంపేట గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ 3898/90 ఏర్పడి 35 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసి సంఘం యొక్క సాధించిన విజయాలను ఆదివాసి సమాజానికి తెలియజేయడం జరిగింది. ముందుగా ఆదివాసి స్ఫూర్తి ప్రదాత అమరులైన కొమరం భీం, బిర్సా ముండా చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. తదనంతరం అందులో భాగంగా బుధవారం చెన్నంపేట గ్రామంలో గ్రామ పటేల్ కోర్స వీరస్వామి చేత జెండా ఆవిష్కరణ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం మండల నాయకులు కంగాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆదివాసి సమాజానికి సంక్షేమ ఫలాలు మరియు ఆదివాసి చట్టాలు, హక్కులు అమలు చేయించడానికి సివిల్ సర్వీస్ అధికారులతో కిన్నెరసాని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉన్నత ఆశయంతో ఏర్పడి వాటి అమలుకు నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అదేవిధంగా ఐదవ షెడ్యూలు భూభాగంలోని ఆదివాసి హక్కులు, చట్టాలు అమలు చేయడానికి రాజీలేని పోరాటాలు చేసి జీవో నెంబర్ 3 ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాని అనుబంధ జీవోల ద్వారా 29 శాఖల్లో కొన్ని వేల ఉద్యోగాలు ఇప్పించిన ఘనత సంఘాన్నికి ఉందని, అలాగే ఆదివాసి ఉద్యోగస్తులకు ప్రమోషన్లు 100% ఇప్పించడానికి విచ్చేశ కృషి చేసిందని అన్నారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లాను రంపచోడవరం కేంద్రగా ఏర్పాటు చేయడాని సమర్థిస్తూ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పోలవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని ఐదవ షెడ్యూలు గ్రామాలను పోలవరం జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. ఆదివాసి నిరుద్యోగులకు 100% విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి 'ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం' చేసి నిరుద్యోగుల జీవితంలో వెలుగులు నింపాలని ఈ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బాడిసే వెంకటేశ్వర్లు, తుర్రం అర్జున్, తుర్రం మంగ, బడిసె శాంతి కిరణ్, కట్టం సుబ్బయ్య, కంగాల అజయ్ కుమార్, ఇర్పా వెంకటేశ్వర్లు, సీసం చుక్కమ్మ, కంగాల తులసి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలి

– ఆదివాసి టీచర్స్ అసోసియేషన్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ఏటిఏ అత్యవసర సమావేశం పోలవరం జిల్లా ఎటపాక మండలంలో మండల అధ్యక్షులు కాక రాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కనితి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక చట్టాలు ఉన్నప్పటికీ మెగా డీఎస్సీ–2025 రూపంలో గిరిజనేతరులను ఏజెన్సీ ప్రాంతంలోకి ఉద్యోగాల పేరుతో వలసలను ప్రోత్సహించడం అన్యాయం అన్నారు. చదివిన చదువులకు ఉద్యోగాలు రాక ఉపాది అవకాశాలు లేక నిరాశ నిస్పృహలో ఉన్న ఆదివాసి యువత రాజ్యాంగేతర శక్తులుగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం పునఃపరిశీలన చేసి మెగా డిఎస్సి 2025 ద్వారా ఏజెన్సీ ప్రాంతంలోకి వచ్చిన గిరిజనేతర ఉపాధ్యాయులను మైదాన ప్రాంతంలోకి పంపించాల్సిందిగా డిమాండ్ చేసారు. ప్రత్యేక ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టం చేసి స్థానిక ఆదివాసి అభ్యర్థులతోనే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. భారత రాజ్యాంగం ఏజెన్సీ ప్రాంతాలకు కొన్ని ప్రత్యేక చట్టాలను కల్పించడం జరిగింది వాటిని పకడ్బందీగా అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల పైన ఉందన్నారు. అలా కాకుండా ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం వలన ప్రభుత్వమే నేరుగ ఏజెన్సీ ప్రాంతాలకు వలసలను ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాయం ప్రసాద్, పూరి కిరణ్ కుమార్, జిల్లా బాధ్యులు మానె ప్రవీణ్, మండల బాధ్యులు అప్క నాగేశ్వర రావు, కుర్సం రాకేష్, పి.పుల్లమ్మ, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ నుండి కార్పొరేట్ ప్రయాణం






**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ & పి.జి కళాశాలలో క్యాంపస్ నుండి కార్పొరేట్ ప్రయాణం అల్యూమిని సంభాషణ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత ఐటి రంగంలో ప్లేస్‌మెంట్స్ సాదించడం మరియు అందులో రాణించాడనికి చాలా నైపుణ్యం కలిగి ఉండాలని, అటువంటి నైపుణ్యాలు ఒక కార్పొరేట్ కంపెనీలలో విధులు నిర్వహించే వారికి ఎక్కువ ఉంటాయి అని భావించి, Deloitte USI,Hyderabad Computer Software Validation Associate గా పనిచేస్తున్న కుమారి నరిసిపల్లి ఉషాను రిసోర్స్ పర్సన్‌గా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉష మాట్లాడుతూ ఒక ఐటి కంపెనీలలో ఉద్యోగం సాధించటానికి కావలిసిన నైపుణ్యలను ఎలా పెంపొందించుకోవాలో అవగాహన తెలియజేశారు. ప్రస్తుత పోటి ప్రపంచంలో ఐటి రంగంలో రాణించడానికి నిరంతరం, కొత్త నైపుణ్యలను అలవరచుకోవాలని, అలాగే సర్టిఫికేట్ కోర్సుల యొక్క ప్రాముఖ్యత నేటి ఐటి రంగంలో ముఖ్యపాత్ర వహిస్తుందని తెలియజేశారు. అదే విధంగా ఎప్పటి కప్పుడు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కరుణ మాట్లాడుతూ ఇటువంటి సదస్సు నిర్వహిం చడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం,పోటితత్వంప్రేరణ మెలుకొంటు దని భావించారు.

ప్రస్తుత ఐటి రంగానికి కావాలసిన మెలుకొవలు మా కళాశాలలో కోడింగ్, ఆప్టిట్యూడ్, సాఫ్ట్ సిల్క్ ఎప్పటికప్పుడు శిక్షణ పొందుతారాని అందుకే మా విద్యార్థినీలు క్యాంపస్ ప్లేస్‌మేంట్స్‌లో రాణిస్తారని ఆనందం వ్యక్తపరిచారు. వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లడుతూ మా కళాశాల పూర్వ విద్యార్థిని ఐవత్రీశేఖ్‌వ వంటి ప్రముఖ సంస్థలో పనిచేయడం కళాశాలకు గర్వకారణమని హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల డిన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ జి.చిరంజీవి, ప్లేస్‌మెంట్స్ ఆఫిసర్ యస్.వి.ఎల్.యన్. నరసింహం, మరియుఅధికసంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నానికి భద్రాద్రి రాముడు రాక



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ముక్కోటి తర్వాతనిరాపత్తు ఉత్సవ సేవలలో భాగంగా దక్షిణ అయోధ్య ప్రముఖ పుణ్యక్షేత్రం తెలంగాణ రాష్ట్రం భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామివారు ఆంధ్రప్రదేశ్ రంపచోడవరం జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామమునకు తరతరాలుగా రావటం ఆనవాయితీ. గ్రామస్తులు అంగరంగ వైభవంగా పండుగల రంగవల్లిలా ముగ్గులతో సాంప్రదాయంగా భద్రాచల ఆలయం నుండి స్వామివారిని పురుషోత్తపట్నం గ్రామం తీసుకురావడం జరుగుతుంది. దీనిలో భాగంగా జనవరి 2వ తేదీ 2026 నాడు స్వామివారు రానున్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో...
వ్యవసాయ మార్కెట్ కమిటీ, పెద్దాపురం


చినరాజప్ప
ఎమ్మెల్యే


నిమ్మకాయల రంగనాగ్
జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు


తుమ్మల రామస్వామి (బాబు)
డిసిసిబి ఛైర్మన్


శ్రీమతి నూనె మంగాలక్ష్మి రామారావు
ఎఎంసి ఛైర్మన్, పెద్దాపురం


శ్రీ మాదిరెడ్డి చంద్రశేఖర్
ఎఎంసి వైస్ ఛైర్మన్, పెద్దాపురం

పాలకవర్గ సభ్యులు
శ్రీమతి చాగంటి వరలక్ష్మి, శ్రీమతి గోలి దేవి, శ్రీమతి గురజాపు దుర్గాభవాని,
శ్రీమతి గుత్తుల సూర్యావతి, శ్రీమతి జల్లాని సుబ్రహ్మణ్యం, శ్రీమతి కొమ్మిరెడ్డి వీర సత్యవేణి,
శ్రీ రేలంగి వెంకట్రావు, శ్రీ సైనం సాల్మన్ రాజు, శ్రీ తలాటం నాగబాబు, శ్రీమతి తులసి దుర్గ,
శ్రీ అమలదాసు యేసుబాబు, శ్రీ గాధంశెట్టి శ్రీనివాస్, శ్రీ యాళ్ళ వీర వెంకట సత్యనారాయణ
శ్రీ దేశరాజు శ్రీనివాస్ మరియు సిబ్బంది,
ఉన్నతశ్రేణి కార్యదర్శి, పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ.

# వెంకన్న నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి బుధవారం తూర్పుగోదావరి జిల్లా రాజానగరంకు చెందిన మద్దూరి సురేష్, వారి కుటుంబ సభ్యులు రూ. 1,20,000 లు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి విశిష్టత గురించి వివరించారు. దాతలకు ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషన్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ,
ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు,
మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# సమస్యల వేగవంత పరిష్కారమే లక్ష్యం

**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు వేగవంతమైన పరిష్కారాలు అందించాలనే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 43, 44, 45, 46 డివిజన్లకు సంబంధించిన ప్రజా దర్బార్ కార్యక్రమం గాంధీనగర్ మునిసిపల్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా గాంధీనగర్ మునిసిపల్ హైస్కూల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ భవనాన్ని సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పాల్గొని ప్రజల నుంచి వచ్చిన వినతులను ప్రత్యక్షంగా విని, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటికి తక్షణ పరిష్కార మార్గాలు చూపడమే ప్రజా దర్బార్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. నగర అభివృద్ధి, మౌలిక వసతులు, త్రాగునీరు, పారిశుధ్యం, రహదారులు వంటి అంశాలపై ఫిర్యాదులు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యక్తిగత పెన్షన్లు, ఇళ్ల స్థలాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని, వాటిని సమగ్రంగా పరిశీలించి సమయపాలనతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను అక్కడికక్కడే నమోదు చేసి, త్వరితగతిన పరిష్కారం అందేలా సంబంధిత శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించామని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తాయని, ప్రజా సమస్యలపై నేరుగా స్పందించేందుకు ఇవి ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ, అదనపు కమిషనర్ కే.టీ.సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీ చరణ్, టిపిఆర్ఓ శైలజ, డీసీపీ కృష్ణారావు, స్థానిక కూటమి శ్రేణులు నీలకాయల సన్నీ కుమార్, బొల్లోజు ఉమామహేశ్వరరావు, గుమ్మల్ల వెంకటేశ్వరరావు, పిన్నంరెడ్డి బుజ్జి, కోకా సత్తిబాబు, కలిదిండి సురేష్, సతీష్, ముదే రాజబాబు, సాదే సత్తిబాబు, కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– ఒకరోజు ముందే పెన్షన్ల పంపిణీతో రాష్ట్రంలో పండగ వాతావరణం**
**– ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన వాసంశెట్టి సత్యం**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన ఇచ్చే పెన్షన్ ఒకరోజు ముందే ఇవ్వటంతో రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందని, అర్హులైన వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు ఇచ్చే విధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన కొనసాగిస్తోందని సత్యం అన్నారు. బుధవారం రామచంద్రపురంలోని 15, 16 వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన కూటమి పార్టీ నాయకులతో కలిసి పాల్గొని వృద్ధులు, వితంతువులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందజేశారు. ఒకరోజు ముందుగానే ఇంటివద్దనే పెన్షన్ అందుకోవడంతో లబ్ధిదారులు భావోద్వేగానికి గురై ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రతి నెల ఒకటో తేదీన ప్రజలకు పండుగలా మారిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవంగా, ఎవరి ఇబ్బంది లేకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందించే వ్యవస్థను కూటమి ప్రభుత్వం



స్థిరపరచిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉదయం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ పంపిణీ జరుగుతుందని, పెన్షన్ పంపిణీ కార్యక్రమం పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్, ఎస్‌కేపిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, కంచుమర్తి బాబురావు, పసుపులేటి సత్తిబాబు, ఏసు దాసు, బరగటి రాంబాబు, లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబరతకు నిలువుటద్దం.. ప్రజా ప్రయోజనమే ఆయన లక్ష్యం



**– కోటనందూరులో 'పీపుల్ స్టార్'**
**ఆర్.నారాయణమూర్తి జన్మదిన వేడుకలు**

**కోటనందూరు, మేజర్ న్యూస్ :** సినీ గ్లామర్ లోకంలో ఉంటూ కూడా సామాన్యుడిలా జీవించడం.. సంపాదించిన ప్రతి రూపాయిని సమాజం కోసమే ఖర్చు చేయడం ఒక్క 'పీపుల్ స్టార్' ఆర్.నారాయణమూర్తికే సాధ్యమని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ అధ్యక్షుడు లక్కాకుల బాబ్జి కొనియాడారు. బుధవారం కోటనందూరు గ్రామ సచివాలయం వద్ద నారాయణమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కమిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బాబ్జి మాట్లాడుతూ నారాయణమూర్తి వ్యక్తిత్వాన్ని స్మరించుకున్నారు. కోట్లు సంపాదించే అవకాశం ఉన్నా, కారు–బంగ్లా వంటి విలాసాలకు దూరంగా ఉంటూ నిరాడంబర జీవితాన్ని గడుపుతున్న మహోన్నత వ్యక్తి ఆయన అని పేర్కొన్నారు. తన సొంత సంపాదనతో ప్రభుత్వ ఆసుపత్రిని, రామాలయాన్ని నిర్మించి ప్రజలకు అంకితం చేసిన ధన్యజీవి ఆర్.నారాయణమూర్తి అన్నారు. రైతు పక్షపాతిగా రైతుల కష్టాలను తీర్చేందుకు తాండవ జలాశయానికి అదనపు జలాలు తీసుకురావడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.

సినీ పెద్దగా గౌరవం : ఆయన చిత్ర పరిశ్రమలో ఏ సమస్య తలెత్తినా పరిష్కరించే పెద్దమనిషిగా ఆయనకు ఉన్న గౌరవం మన ప్రాంతానికే గర్వకారణం అన్నారు.

పారిశుధ్య కార్మికులకు గౌరవం : పీపుల్ స్టార్ ఆర్.నారాయణమూర్తి పుట్టినరోజున సమాజ సేవలో నిమగ్నమయ్యే పారిశుధ్య కార్మికులను గౌరవించడం సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా కమిటీ సభ్యులు కోన రాంబాబు, అనకాపల్లి రమణ, గజ్జలపు జయ, చింతాకుల వెంకటేష్, లక్కాకుల గోవిందు, పాలిక శ్రీను, బుద్ద చెల్లారావు తదితరులు పాల్గొని పీపుల్ స్టార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాగా సత్యవతికి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ,మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు జాగా సత్యవతి సమర్పించిన సిద్ధాంత వ్యాసం జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. జాగా సత్యవతికి ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు లభించింది. జాగా సత్యవతి సమర్పించిన సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ ఆఫ్ రోబస్ట్ మెథడ్స్ ఫర్ డిటెక్షన్ అండ్ క్లాసిఫికేషన్ ఆఫ్ బ్రెయిన్ ట్యూమర్స్" ను కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె.రామాదేవి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## శ్రీ సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,91,93,983లు



**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో బుధవారం నాడు హుండీల ఆదాయాన్ని నిత్య కళ్యాణమండపంలో, దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్ మరియు కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాథరావు సమక్షంలో లెక్కించారు. ఈ లెక్కింపులో బంగారం 13 గ్రాములు, సిల్వర్ 825 గ్రాములు, యూఎస్ఏ డాలర్స్ 293, మలేషియా రిగ్గిట్ 43, సింగపూర్ డాలర్స్ 56, యూఏఈ దర్హమ్స్ 20, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ బహ్రెయిన్ దినార్ 1, యుఏఈ దిర్హామ్ 20, సౌదీ రియాల్స్ 20, ఆస్ట్రేలియన్ డాలర్స్ 70, కువైట్ దినార్ 2, ఇంగ్లండ్ పౌండ్ 15, సౌత్ ఆఫ్రికన్ రిజర్వ్ బ్యాంక్ రాండ్ 500, నరోడోవీ బ్యాంక్ పోల్స్కి -పోలిష్ జ్లోటీ 1700 మరియు రూ.1,91,93,983లు ఆదాయం వచ్చిందని దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ లెక్కింపులో సేవకులు, దేవస్థానం సిబ్బంది, పురోహితులు, నాయి బ్రాహ్మణులు, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీలో జగన్మోహనుడి వైభవం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి ఆలయానికి ఇటీవల కాలంలో భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. నిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో శోభిల్లుతుంది. వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కుబడులు సమర్పించుకుంటున్నారు. ఐదు బుధవారాలు ఐదు ఆలయ ప్రదక్షిణాలు చేస్తే అనుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఉదయం సుప్రభాత సేవ నీరాజనం, మంత్రపుష్పం, వేద పారాయణం, నివేదన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. ఇటీవల కాలంలో ఆలయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్న ప్రసాద వితరణ కూడా చేస్తున్నారు. ఇందుకోసం దాతలు ముందుకు వచ్చి లక్షలాది రూపాయలు సమర్పిస్తున్నారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి పదవి బాధ్యతలు చేపట్టాక ఆలయం మరింత ప్రగతి సాధించింది. పార్కింగ్ ఏర్పాటు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇటీవల కొత్తగా పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహింపచేశారు. ధనుర్మాసం సందర్భంగా ఉదయం తీర్థపు బింది తీసుకువచ్చి సేవా కాలం నిర్వహిస్తున్నారు. ఆయా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తన్మయత్వం పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కరాల నాటికి నిత్య కళ్యాణ మండపం అన్నదానశాల నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, ఆలయ చైర్మన్ సభ్యులు మెర్ల నాగేశ్వరరావుతో పాటు పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, తోటి సిబ్బంది కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారన్నారు.

# మన్యం చరిత్రలో చెరగని ముద్ర





– ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో పాలాభిషేకం

**నిరంపచోడవరం, మేజర్ న్యూస్ :** మన్యం చరిత్రలో చెరగని ముద్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వేసారని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి పేర్కొన్నారు. పోలవరం జిల్లా ఏర్పాటు పై ఆదివాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.నిమన్యవాసుల చరిత్రలో చెరగని ముద్రగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉంటారని కూటమి సర్కార్‌కి కృతజ్ఞతగా ఉంటామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం ఎన్టీఆర్ కూడలిలో బుధవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పోలవరం జిల్లా ఏర్పాటు చేసినందుకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కూటమి సర్కార్ పేరుతో కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆమె కూటమి సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చే క్రమంలో రాజీ లేకుండా సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాట ఇచ్చి నెరవేర్చే వ్యక్తి అన్నారు. ఆయన చరిత్రలో ఒక సువర్ణధ్యాయం ఉంటారన్నారు. రంపచోడవరం నియోజకవర్గం ప్రజల పాలిట దేవుడుగా ఉంటారని కొనియాడారు. మన్యం చరిత్రలో ఆయన చేసే సంస్కరణలు ఎప్పటికి మర్చిపోలేని విధంగా ప్ర యో జ న కా రి గా ఉంటాయన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కూటమి సర్కార్ కి మన్యవాసులు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూరమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి, నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్లె సునీత, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి, పాపోలు శ్రీనివాస రావు, నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్న దొర, సీతపల్లి దేవస్థానం డైరెక్టర్ సిద్ధా వెంకన్న దొర, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు, మాజీ సర్పంచ్ నిరంజనీ దేవి, బీసీ విభాగం నాయకులు ఎంపీటీసీ కరక వెంకటరమణ, మాజీ ఎంపీపీ తీగలప్రభ, రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, కంగల పోశమ్మ, మండలపార్టీ అధ్యక్షులు పుల్లయ్య, భాస్కర రావు, రమణారెడ్డి, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు వెదుళ్ల లచ్చిరెడ్డి, గొర్లె చిన నారాయణ, ఉద్యోగ సంఘాల నేతలు బోండ్ల వర ప్రసాద్, ఎల్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ట్రోఫీ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

– ఆర్డీవో శ్రీకర్

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఈ నెల 11 నుండి 13 వరకు నిర్వహించనున్న సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కొత్తపేట ఆర్డిఓ శ్రీకర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతికి ముందుగా నిర్వహించనున్న ట్రోఫీ పోటీల సమయం దగ్గర పడుతుండటంతో అధికారులు అందరూ కలిసికట్టుగా ఉండి పనులు పూర్తిచేయాలని సూచించారు. పోటీలలో పాల్గొనేవారికి వసతుల ఏర్పాటు, అలాగే సందర్శనకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ గోదావరి ట్రోఫీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట రామన్, ఎస్సై ఎస్.రాము, ట్రోఫీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెచ్చ అనిల్, డిప్యూటీ ఎంపీడీవో ఎం.ఆర్.కే.రాజు, వీఆర్వోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# 'పోలవరం' జిల్లా ఎస్పీ కార్యాలయం ప్రారంభం



– బాధ్యతలు స్వీకరించిన అమిత్ బర్దార్

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పోలవరం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌గా ఏఎస్ఆర్ జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ రంపచోడవరం పోలీసు స్టేషన్ వద్ద మీటింగ్ హాలులో బుధవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఎస్పీ అమిత్ బర్దార్ నూతన సంవత్సరం–2026 శుభాకాంక్షలు తెలిపారు. పోలవరం (రంపచోడవరం) జిల్లా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు నూతన సంవత్సరాన్ని శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి కార్యకలాపాలను సహించబోమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ మరియు ఇతర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనధికారిక కార్యక్రమాలు, శబ్ద కాలుష్యం మరియు సంఘ విద్రోహ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల భద్రతను నిర్ధారించడానికి ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నామని చెప్పారు. సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్ లేదా లింకులకు స్పందించవద్దని సూచించారు. పోలీసింగ్‌ను ప్రజలకు మరింత చేరువ చేయడానికి పోలీస్–ప్రజా సమన్వయం, నేరాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన మరియు సైబర్ అవగాహన కార్యక్రమాల వంటి కార్యక్రమాలను పోలీస్ శాఖ బలోపేతం చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని ఎస్పీ నొక్కి చెప్పారు మరియు ఏదైనా సమస్య లేదా సమాచారం ఉన్నట్లయితే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని లేదా డయల్ 112కు కాల్ చేయాలని పౌరులను కోరారు. నూతన సంవత్సరం 2026 ప్రతి ఒక్కరికీ శాంతి, ఆనందం మరియు భద్రతను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న పితాని



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో ఎన్‌టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగింది. జనసేన మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము మరియు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో రాజుల తూరంగిలో లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పెన్షన్ నగదును అందజేయడం జరిగింది. మాజీ ఎంపిటిసి పితాని వెంకటరాము మాట్లాడుతూ ఎన్‌టీఆర్ పెన్షన్ భరోసా పథకం పేద కుటుంబాలకు కొండంత అండగా నిలిచిందన్నారు. తూరంగిలో మొత్తం పెన్షన్లు 2911 అందులో వృద్ధాప్యం 1212, వికలాంగులు 335, వితంతువులు 974, వంటరి మహిళలు 108, మత్స్యకారులు 218, డప్పు కళాకారులు 5, అభయహస్తం 34, కల్లుగీత కార్మికులు 7, నేత కార్మికులు 4, చర్మకారులు 6, ఆరోగ్య పెన్షన్లు, 8 పంపిణీ చేయడం జరుగుతుందని నెలకు రూ.4 వేలు అందించడం ద్వారా వృద్ధులు, ఒంటరి మహిళలు గౌరవంగా బతకగలుగుతున్నారని, ఈ సంక్షేమ పథకాన్ని ఒక మహా సంకల్పంగా ముందుకు తీసుకెళ్తామని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముమ్మాటికీ ప్రజల ప్రభుత్వం అన్నారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించే ఇలాంటి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని పేర్కొన్నారు. తమ గడప వద్దకే వచ్చి చిరునవ్వుతో పెన్షన్ అందజేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పెన్షన్ పెరగడమే కాకుండా, సకాలంలో అందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ లకు పెన్షన్‌దార్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్. నాగఫణి బాబు. బిల్ కలెక్టర్ తేజ, పంచాయితీ సిబ్బంది, జనసేన నాయకులు ఆకుల మణికుమార్ పాల్గొన్నారు.

# ధవళేశ్వరంలో భారీగా గంజాయి సీజ్

–ఇద్దరు అరెస్టు



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** చెరుకూరి లే ఔట్‌లో అక్రమంగా గంజాయి నిల్వ ఉం దనే సమాచారంతో ధవళేశ్వరం సిఐ టీ.గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి ఇద్దరు ముద్దాయిలు సూర్య గాంధీ, తిమ్మరాజులను అరెస్టు చేసి 21 కెజిల గంజాయి సీజ్ చేశారు. ఈ గంజాయిను వైజాగ్ ఏజెన్సీ ప్రాంతం నుండి తీసుకు వచ్చినట్లు నిందితులు తెలిపారు. నిందితులపై గతంలో క్రిమినల్ కేసులు వున్నాయని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ పోలీసులును అభినందించారు.

# విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

–ఏలేశ్వరంలో ఎస్.ఎఫ్.ఐ అవగాహన సదస్సు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలంలో బుధ వారం విద్యార్థులకు మద్యం అలాగే మత్తు పదార్థాల పై ఎస్ఎఫ్ఐ సభ్యులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో యువత మరియు విద్యార్థి లోకం విచక్షణ కోల్పోయి వ్యసనాల బారిన పడకుండా ఉండేందుకు ఎస్.ఎఫ్.ఐ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా నాయ కులు విపిన్ కుమార్ మాట్లాడుతూ అక్షరం ఆయుధంగా ఎదగాల్సిన విద్యార్థులు, మత్తు పదార్థాలకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. చదువుపై దృష్టి సారించి, సమాజ మార్పులో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతామని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని చేతులు చాచి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు ఎస్.ఎఫ్.ఐ నాయకులు విపిన్ కుమార్, కార్యకర్తలు షణ్ముఖ్, యశ్వంత్ పాల్గొన్నారు.

# డి. నాగార్జునకు ఘన సత్కారం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సమాచార పౌర సంబంధశాఖలో వివిధ హోదాల్లో ప్రజలకు సమాచార సేవలు, మీడియాకు సంక్షేమ కార్యక్రమాలు అందించే అవకాశం తనకు లభించిన అదృష్టమని, వృత్తిపరంగా ఎనలేని సంతృప్తి నిచ్చిందని ఆ శాఖ విశ్రాంత డిప్యూటీ డైరక్టర్ డి.నాగార్జున తెలిపారు. బుధవారం పదవీ విరమణ చేసిన సమాచార పౌర సంబంధశాఖ, డిప్యూటీ డైరక్టర్, కాకినాడ డి.నాగార్జునను స్థానిక రామారావుపేటలోని జడ్పీ కళ్యాణ మండపంలో సమాచారశాఖ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, బంధుమిత్రులు ఘనంగా సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, పశుసంవర్ధక శాఖ జెడి కృష్ణారావు, డిఈఓ పిల్లి రమేష్, సాంఘిక సంక్షేమశాఖ జెడి శోభారాణి, ఎల్డియం సిహెచ్ఎస్వి ప్రసాద్, తూనికల కొలతలు డిసి జనార్ధనరావు, డ్వామ ఎపిడి ఎం.భానుప్రకాష్ పలువులు జిల్లా అధికారులు హాజరై పదవీ విరమణ చేసిన డిడి నాగార్జున చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మల్లిబాబు మాట్లాడుతూ సౌమ్యం, స్నేహశీలతలకు మారుపేరుగా నిలిచి, మీడియాకు, జిల్లా యంత్రాంగానికి డిడి నాగార్జున తలలో నాల్కలా నిలిచి సమర్ధవంతమైన సేవలు అందించారన్నారు. తన అపార అనుభవం, అవగాహనలతో సమజానికి సేవలు కొనసాగించాలని కోరారు. మీడియా ప్రతినిధులు టి.మధుసూధనరావు,ఎస్.శివన్నారాయణరెడ్డి, పిఎస్ఎం.కృష్ణం రాజు, బిఎవన్ వర్మ, ఎంవి శివరామకృష్ణ, బొడ్డు వెంకటరమణ తదితరులు ఆయన మీడియాకు అందించిన నిరుపమాన సేవలకు ధన్యవాదాలు తెలియజేశారు. తాను నిర్వహించిన పదవులను విలువలు, నిబద్ధతలుతో సమర్ధవంతంగా నిర్వహించి వాటికి వన్నెతెచ్చారని, తోటి అధికారులకు, సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని ఆయన మిత్రులు, ఆప్తులు కొనియాడారు. సమాచార శాఖ అధికారులు డిఐపిఆర్ఓ, తూ.గో. జిల్లా కె.లక్ష్మీనారాయణ, ఎఈఐఈ సి.బాబూరావు, డివిజనల్ పిఆర్ఓలు పి.రవి, ఎం.ఎల్. ఆచారి, ఎవిసూపర్ వైజర్లు శ్రీనివాస నెహ్రూ, జి.డి.రాజు, జోన్-1,2 జిల్లాలలో పనిచేస్తున్న, విశ్రాంత సమాచార శాఖ సిబ్బంది పదవీ విరమణ చేసిన డిడి నాగార్జునతో తమ అనుబంధాలను అందరితో పంచుకుని, ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన డిడి నాగార్జున సమాచారశాఖ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, బంధుమిత్రులు తనకు అందించిన ఆత్మీయ సత్కారానికి ధన్యవాదాలు తెలియజేసారు. అందరి సహాయసహకారాలతో సమాచార శాఖలో వివిధ భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించగలిగానని తెలియజేశారు. తనకు అండగా నిలిచి ప్రోత్సహించిన జిల్లా కలెక్టరు, జిల్లా అధికారులు, సమాచార శాఖ ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది, మీడియా మిత్రులు,అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమాంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్.కె.బి.అహ్మద్, పీఆర్ఓ ఎస్.అజయ్, టైపిస్ట్ కె.భారతి, జూనియర్ అసిస్టెంట్ ఆర్ఎస్.కుమార్, రికార్డు అసిస్టెంట్ టి.వెంకటేశ్వరరావు, ఫోటో గ్రాఫర్ సీహెచ్. నరేశ్ బాబు, వీడియోగ్రాఫర్ ఐ.నాగార్జున, ఇతర సిబ్బంది జె.సతీష్ బాబు, కె.గోపి, కె.లక్ష్మి, డీ.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం చెరువు లీజులో నిబంధనలకు నీళ్లు



**- పట్టించుకోని పంచాయతీ అధికారులు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆత్రేయపురం గ్రామంలోని లచ్చిరాజు చెరువు పాటదారుడు నిబంధనలు పాటించకుండా లీజుదారుడు ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ చెరువును మూడేళ్ల పాటు చేపలు పెంచుకునేందుకు లీజుకు తీసుకున్న లీజిదారుడు మరోకరికి సబ్ లీజుకి ఇచ్చి వ్యవసాయ సాగు చేస్తున్న పంచాయతీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోడం పలు విమర్శలకు తావిస్తోంది. నిబంధనల ప్రకారం చెరువులో చేపలు పెంచుకునేందుకు లీజు దక్కించుకున్నవారే చెరువును నిర్వహించవలసి ఉండగా సబ్ లీజుకి ఇచ్చి వేరొక వ్యక్తి వ్యవసాయం చేయడం మత్స్యకారుల జీవనోపాదికి గండి కొడుతోంది. అయినప్పటికి గ్రామ కార్యదర్శి, పాలకవర్గం పట్టించుకోకపోవడంతో లక్షలాది రూపాయలు చేతులు మారాయని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే చేపల చెరువు పెంపకందారుడు చెరువు గట్టును, చెరువును పరిశుభ్రంగా ఉంచవలసి ఉండగాచెరువు చెత్తా గట్టు రుప్పలు చెదారంతో నిండి వుంది. అలాగే మండలంలో ఉన్న పంచాయతీ చెరువులు కూడా సొసైటీ దారులు తక్కువ లీజుకు తీసుకుని మండలానికి సంబంధించిన వ్యక్తులకు కాకుండా అధిక రేట్లకు లీజుకి ఇచ్చుకుని సొమ్ములు చేసుకుంటున్నారు. అడిగే నాథుడే లేడు. ఇలా కాకుండా ఏ గ్రామంలో ఉండే చెరువులకు ఆ గ్రామము వారికే ఇస్తే చాలామంది మత్స్యకారులు బతుకుతారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం లచ్చిరాజు చెరువులో నిబంధనలకు విరుద్ధంగా చేపల పెంపకం కొనసాగించకుండా, వ్యవసాయ సాగు చేస్తున్నవారిపై అధికారులు దృష్టి సారించి అక్రమాలను అరికట్టాలని, చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వే లక్ష్యం.. మంత్రి దుర్గేష్

**-'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం**

**-నిడదవోలు నియోజకవర్గంలో ఇంటింటికీ వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేసిన మంత్రి దుర్గేష్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్లు అందించి అండగా నిలుస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. డిసెంబర్ 31వ తేదీ బుధవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు, ఉండ్రాజవరం మండలం వడ్లూరు, నిడదవోలు రూరల్ మండలం రావిమెట్ల గ్రామాల్లో మంత్రి దుర్గేష్ "ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల" పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను పేరుపేరునా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి స్వయంగా ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంతో వృద్ధులు, దివ్యాంగులు భావోద్వేగానికి లోనై మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేశంలో పెన్షన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీ మొత్తంలో ఖర్చు చేస్తుందని, ప్రజల ప్రయోజనాల విషయంలో కూటమి ప్రభుత్వము చేపడుతున్న కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కావడంతో, లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ఒకరోజు ముందుగానే (డిసెంబర్ 31న) రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ చేపట్టామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి, ఎటువంటి అవినీతికి తావులేకుండా నేరుగా ఇంటివద్దకే అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు కాలయాపన చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన మొత్తాన్ని అమలు చేస్తూ పారదర్శకతకు పెద్దపీట వేసిందన్నారు.

# తీవ్ర ఉద్రిక్తలు మధ్య శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** తీవ్ర ఉద్రిక్తల్లో మధ్య ఎట్టకేలకు బుధవారం సాయంత్రం శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని కాపు సామాజిక వర్గీయులు ప్రతిష్టించారు. దీన్ని తీవ్రంగా ప్రతిఘటించిన మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అడ్డుకోగా పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు. ఇరువర్గాల మధ్య వివాదం చెలరేగకుండగా పోలీసులు రెవెన్యూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. డిఎస్పి సుంకర మురళీమోహన్, ఆర్డిఓ పి.శ్రీకర్ పరిస్థితిని ఘటనా స్థలంలో నుండి సమీక్షిస్తున్నారు.

# గ్రామాలలో అభివృద్ధిపై ఎంపిడిఓ సూర్యనారాయణ సమీక్ష

**పెద్దాపురం,మేజర్ న్యూస్ :** బుధవారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వి.సూర్యనారాయణ, డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి,ఎంజిఓ వై.శ్రీహరిలతో కలసి పంచాయతీ కార్యదర్శులతో గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు, ఇంటి పన్నుల వసూళ్ళపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపిడిఓ తెలుపుతూ ఇంటి పన్నుల వసూళ్ళు వేగవంతం చేయాలని, పారిశుద్యంలో భాగంగా డ్రైన్లు అవసరమైన చోట్ల మ్యాజిక్ డ్రైన్లు ఏర్పాటు చేయించాలని, గ్రామ సచివాలయ సిబ్బంది ఆన్‌లైన్ హాజరు ఖచ్చితంగా నమోదు చేయాలని, పలు సూచనలు ఎంపిడిఓ చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాస్, జానీఖాన్, వెంకటేష్, నక్కా సత్యనారాయణమూర్తి, ఫణికుమార్, బషీర్, బి.వి.వి.రమణ, పలువురు పంచాయతీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

# పెన్షన్ దారులు ఫిబ్రవరి 28 లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

**-కృష్ణ వర్మ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పెన్షన్ దారులు 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 లోగా తమ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించాలని రాజవొమ్మంగి విశ్రాంతి ఉద్యోగుల సంఘ ప్రెసిడెంట్ ఎస్ బి బి కృష్ణ వర్మ తెలిపారు.

జీవన్ ప్రమాణ పోర్టల్ ద్వారా సర్టిఫికెట్లు సమర్పించవలెను.

వేలిముద్రలు పడని వారు ఐరిస్ ద్వారా గాని, ముఖ గుర్తింపు యాప్ ద్వారా గానీ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని, మండలంలో గల పెన్షన్ దారులు అడ్డ తీగల ట్రెజరీలో కానీ రాజ వొమ్మంగి పెన్షన్ కార్యాలయంలో గాని గడువులోగా సమర్పించాలన్నారు. వ్యాధులతో బాధపడుతూ కదలలేని పరిస్థితుల్లో ఉన్న వారికి వారి ఇంటికి వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ చేయబడునని ఈ సేవలన్నీ పూర్తిగా ఉచితమని మండలంలోని అందరు పెన్షనర్ దారులు ఈ అవకాశం సద్వినియోగ పరచుకోవలసినదిగా ఆయన కోరడమైనది.

# రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-మంత్రి కందుల దుర్గేష్**



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కందుల దుర్గేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, సరికొత్త ఆశయాలతో 2026 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని తెలిపారు. ప్రజా క్షేమమే ధ్యేయంగా ఈ ఏడాది మరిన్ని మంచి పనులు చేసేందుకు ప్రజలందరి దీవెనలు ఉండాలని ఆశిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో నిడదవోలు సమగ్రాభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా ఏపీ పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కి పర్యాటకుల గమ్యస్థానంగా మారుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కళలు, సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని వాటికి పునరుజ్జీవం వస్తుందని తెలిపారు. సినిమాటోగ్రఫీలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికామని, సామాన్యులకు సినిమాను చేరువ చేసేందుకు, రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలో, కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, ఈ ఏడాది మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేసేందుకు ప్రజలందరి దీవెనలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రతి పేదవాడి ఇంటా సుఖసంతోషాల వెలుగులు నిండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో తులతూగాలని మనసారా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొత్త ఆశలు, కొత్త ఆశయాలు,కొత్త లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న అందరికీ సత్ఫలితాలు కలగాలని మంత్రి కందుల దుర్గేష్ భగవంతున్ని వేడుకున్నారు. ఈ శుభ సందర్భంలో రాష్ట్ర ప్రజలకు, నిడదవోలు నియోజకవర్గ ప్రజలకు, తోటి ప్రజా ప్రతినిధులకు, మీడియా ప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసేన వీరమహిళలు, జనసైనికులకు అందరికీ మంత్రి దుర్గేష్ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనోత్సాహంతో ఉన్నతమైన ఆశయాలతో నూతనత్వాన్ని, అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

## సామర్లకోట మండలం పెద్దాపురం డివిజన్ పరిధిలోనే- ఆర్డీఓ కె.శ్రీరమణి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా పున:నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సామర్లకోట మండలాన్ని కాకినాడ రెవెన్యూ డివిజన్ నుండి పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌కి మార్చుతూ 31-12-2025న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్ ప్రచురణ చేయడం జరిగిందని ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఇప్పటి నుండి సామర్లకోట మండల పరిధిలో గల గ్రామాలు, పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోకి రావడం జరిగిందని, కావున సామర్లకోట మండల పరిధిలోని గ్రామాల ప్రజలు గమనించి, ఆయా గ్రామాలలో గల సాధారణ పరిపాలనకు సంబంధించిన పనులకు, శాఖాపరమైన పనులకు పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అధికారులను సంప్రదించాలని ఆర్డీఓ శ్రీరమణి తెలిపారు.

## జిల్లా కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ వెంకటలక్ష్మి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** పోలవరం జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఏ.దినేష్ కు వ రాం గ్ న్ రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తగా ఏర్పడినా పోలవరం జిల్లా కేంద్రమైనరంప చోడవరంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభించడానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఏ దినేష్ కుమార్‌ని కలిసి విషెస్ తెలిపారు.

ఈ సందర్భంగాఎంపీపీ వెంకటలక్ష్మిని కలెక్టర్ అభినందించారు.

# పోలీసుల పనితీరు భేష్



**- శివలింగం ధ్వంసం కేసులో నిందితుడి అరెస్టు పట్ల హర్షం**

**- పోలీసు అధికారులను సన్మానించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరుగాంచిన ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వరస్వామి ఆలయ వెనుక ప్రాంగణంలోని శివలింగాన్ని ధ్వంసం చేసిన కేసులో గంటల వ్యవధిలోనే నిందితుడుని అరెస్టు చేసి, భక్తుల మనోభావాలు కాపాడారని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం హర్షం వ్యక్తం చేశారు.

బుధవారం సాయంత్రం ఆయన కూటమి పార్టీ నాయకులు జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఇతర నాయకులతో డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి పోలీసు యంత్రాంగం పనితీరును, చిత్తశుద్ధిని అభినందిస్తూ రామచంద్రపురం డి.ఎస్.పి రఘువీర్, సీఐ ఎం వెంకటనారాయణ, ఎస్ఐ నాగేశ్వరరావు, ద్రాక్షారామం ఎస్ఐ ఎం.లక్ష్మణ్, ఇతర పోలీసులను కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దుస్సాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ దురదృష్టకరమైన ఈ సంఘటన, సున్నితమైన అంశాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకుని గంటల వ్యవధిలోనే నిందితుడుని అరెస్ట్ చేయడం అభినందనీయమని ప్రశంసించారు.

ఈ ఘటనతో తమకు, ప్రజలకు పోలీస్ యంత్రాంగంపై మరింత నమ్మకం పెరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. హిందువులకు అతి పవిత్రమైన ముక్కోటి ఏకాదశి రోజున శివలింగం ధ్వంసం చేయడంతో భక్తులు, ధార్మిక సంఘాలు, ప్రజలు తీవ్ర మనోవేదనకు గురయ్యారని ఇలాంటి సంఘటనలు పోరావృతం కాకుండా చూడడంతోపాటు, నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు ఉండవల్లి శివ, కవల నానాజీ, అంకం శ్రీనివాస్, కంచుమర్తి బాబూరావు, గొల్లపల్లి కృష్ణ, సలాది నాయుడు, చిల్లి నాగేశ్వరరావు, ఉడుముడి బుజ్జి, గున్నం వినోద్, పలువురు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము చేస్తుండగా ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట కోదండరాంపురం ప్రాంతానికి చెందిన కాకర రాజు (26) ట్రాక్టర్ డ్రైవర్ దమ్ము చేస్తుండగా ట్రాక్టర్ తిరగబడి మృతి చెందాడు. బుధవారం కాపవరం గ్రామం వద్ద దమ్ము చేస్తుండగా రాజు కు ఫిట్స్ రావడంతో ట్రాక్టర్ అదుపు చేయలేక తిరగబడింది. రైతులు సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతునికి తండ్రి చిన్నతనంలో చనిపోగా ఉపాధి కోసం తల్లి గల్ఫ్‌లో ఉంటుంది. రాజు మృతితో కోదండరాంపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కో- ఆప్షన్ సభ్యుడు మన్యం చంద్రరావు రాజీనామా



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వ్యక్తిగత కారణాలతో మునిసిపల్ కో- ఆప్షన్ సభ్యుడు మన్యం చంద్రరావు తన పదవికి రాజీనామా చేశారు. మన్యం టిడిపి లో సీనియర్ కౌన్సిలర్ గా పని చేయగా, ఆయన భార్య పద్మావతి చైర్మన్ గా పని చేశారు. మన్యం టిడిపికీ రాజీనామా చేసి వైసిపిలో చేరడంతో వై సిపి అధిష్టానం మన్యం చంద్ర రావు కు మున్సిపల్ కో ఆప్షనల్ పదవి ఇచ్చి గౌరవించింది. మన్యం రాజీనామాను మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీవిద్యకు అంద చేశారు. కౌన్సిల్, సమావేశం వాయిదా సామర్లకోట కౌన్సిల్, బడ్జెట్ సమావేశంలో అధికారులు అందుబాటులో లేరని మెజారిటీ కౌన్సిల్ సభ్యులు సమావేశం వాయిదా వేయాలని కోరడంతో సమావేశాన్ని మునిసిపల్ ఛైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ వాయిదా వేశారు.

## వివాహేతర సంబంధం నేపథ్యంలో కత్తితో దాడి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వివాహేతర సంబంధం నేపథ్యంలో సామర్లకోట సత్యనారాయణ పురంలో నివాసముంటున్న మహిళపై బుధవారం వ్యక్తి కత్తితో దాడి చేసి పరారయ్యాడు. రావు లక్ష్మి అనే మహిళ ట్రైన్‌లో కూరగాయలు అమ్ముకుంటూ సామర్లకోట సత్యనారాయణపురంలో ఒంటరిగా నివసిస్తుంది. రైల్వే స్టేషన్లో టీ అమ్ముకునే కాయ రాజా కొడవలితో లక్ష్మి కాళ్లు, చేతులపై కొయ్యడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించి కాకినాడకు తరలించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ తనిఖీ చేసిన ఎంపీడీవో





**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఒకరోజు ముందుగా అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను స్థానిక ఎంపీడీవో యాదగిరిశ్వరరావు తనిఖీ చేశారు. కూటమి నేతల సమక్షంలో సచివాలయ సిబ్బంది బుధవారం ఉదయం 6 గంటల నుండి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అందజేశారు. దూసరపాము, రాజవొమ్మంగి గ్రామాల్లో ఇస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు పాల్గొని లబ్దిదారులకు అందజేశారు.

2026జనవరి నెల కు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ నిమిత్తం మండలానికి చెంది 6305 మంది లబ్దిదారులకు గాను రూ రెండు కోట్ల 60 లక్షల 85 వేల 500 మంజూరైనట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే పింఛన్లు అందజేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.










# ఏపీలో 'సూపర్ సిక్స్' ప్రభంజనం

ఏడాది పాలనలో సంక్షేమ సునామీ!

- 2025లో కూటమి సర్కార్ అప్రతిహత విజయాలు
- ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వెల్లడి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 2025 సంవత్సరంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 'సూపర్ సిక్స్'హామీలను తూ.చా. తప్పకుండా అమలు చేస్తూ ప్రజలగుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకుందని శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. గాంధీనగర్ మున్సిపల్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన 'ప్రజాదర్బార్' కార్యక్రమంలో ఆయనపత్రికా విలేకరులతో మాట్లాడారు.

**సంక్షేమ పథకాల జైత్రయాత్ర :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని కొండబాబు వివరించారు.ఈ ఏడాది సాధించిన ప్రధాన విజయాలు ఇవే:

**- తల్లికి వందనం :** 67.27 లక్షల మంది విద్యార్థుల కోసం రూ.10,090కోట్లు నేరుగా తల్లుల ఖాతాల్లో జమ.

**- అన్నదాత సుఖీభవ :** 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఆర్థిక సాయం.

-దీపం-2 : కోటిన్నరకు పైగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ఏడాదికి మూడు చొప్పు.

**- ఉచిత బస్సు ప్రయాణం :** మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ద్వారా ఇప్పటివరకు 3.25 కోట్ల ప్రయాణాలు సాగగా, ప్రభుత్వం దీనికోసం రూ. 1,144 కోట్లు వెచ్చించింది.

**-ఎన్టీఆర్ భరోసా :** ఏడాదికి రూ. 33,000 కోట్లు పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచింది.

**-ఉద్యోగాల జాతర - పారిశ్రామిక ప్రగతి :** నిరుద్యోగుల కల సాకారం చేస్తూ మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేశామని ఆయన తెలిపారు. అలాగే, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి 11.28 శాతం సాధించిందని, సీఐఐ సమ్మిట్ ద్వారా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాల సృష్టికి బాటలు పడ్డాయని కొండబాబు స్పష్టం చేశారు.

**మౌలికసదుపాయాలు&పాలన: అమరావతి నిర్మాణం :** రాజధాని పనులు శరవేగంగా పుంజుకున్నాయి.

**రహదారులు :** రూ. 4,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, నిర్మాణాలు పూర్తి.

**ముఖ్యమంత్రి దార్శనికతకు నిదర్శనం :** విశాఖ ఐటీ హబ్,గూగుల్ - రిలయన్స్ డేటా సెంటర్లు,టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కావడం రాష్ట్ర ఐటీ రంగానికి కొత్త కళనుతెచ్చాయనికొండబాబు అన్నారు. ఎస్సీ వర్గీకరణ,మైనారిటీల సంక్షేమానికి రూ.3,670 కోట్లు, పురోహితులు, పాస్టర్లు, ఇమామ్‌ల గౌరవ వేతనాల పెంపు వంటి చర్యలు సామాజిక న్యాయానికి నిదర్శనమని ఆయన కొనియాడారు."గడిచిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం పాలనలో వేగవంతమైన పారదర్శకతను పెంచింది. రానున్న రోజుల్లో ఏపీని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని కొండబాబు ధీమా వ్యక్తం చేశారు.







